విశాలాంధ్ర కృష్ణా జిల్లా

'రెడ్డయ్య' మృతి తీరనిలోటు : మేరుగ నాగార్జున

విశాలాంధ్ర-కూచిపూడి : బందరు పార్లమెంట్ మాజీ సభ్యులు కొలుసు పెద్ద రెడ్డియ్య మృతి రాజకీయ లోకానికే తీరనిలోటు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున పేర్కొన్నారు. ఆయన శనివారం మొవ్వ మండలం కారకంపాడు గ్రామానికి విచ్చేసి రెడ్డయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అప్పటి భారత దేశ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో తెలుగుదేశం పార్టీ తరఫున పార్లమెంటు సభ్యులుగా ఉన్న రెడ్డయ్య తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం ప్రభుత్వానికి అండగా నిలిచి ఐదు సంవత్సరాలు పరిపాలన సజావుగా సాగడానికి సహకరించిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయ దురంధరుడయిన ఈయన మృతి బీసీ లోకానికి తీరని లోటని కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు ఉప్పాల రాంప్రసాద్ పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, పెదన జడ్పీటీసిలు, పలవురు ఎంపీటీసీలు పాల్గొని రెడ్డియ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కూచిపూడి పీఏసీఎస్ డైరెక్టర్ మృతికి నివాళులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం భట్లపెనుమర్రు మాజీ సర్పంచ్, కూచిపూడి ప్రాథమికవ్యవసాయ పరపతి సహకార సంఘం డైరెక్టర్ దోప్పలపూడి పాప మృతి పార్టీకి తీరనిలోటని వైయస్సార్సీపి జిల్లా మహిళా అధ్యక్షురాలు, బాపులపాడు మండల మాజీ జెడ్పిటిసి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాతృమూర్తి కైలే జ్ఞానమణి పేర్కొన్నారు. భట్లపెనుమర్రులో శుక్రవారం మృతి చెందిన శనివారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రస్తుతం రెండువిడతలుగా సొసైటీ డైరెక్టర్‌గా కొనసాగుతూ పేద, సన్న చిన్న కారు రైతులకు రుణాల పంపిణీ కోసం ఆమె చేసిన సేవలను ప్రస్తావించారు. ఆమె కుమారుడు అడ్వకేట్ చంద్రప్రతాప్, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ మట్టా ఇందిర, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం, నాయకులు కొండేటి చందు, అయ్యంకీనాగార్జున, సుధాకర్ మాస్టారు, గంద్రపు సీనయ్య మాస్టారు, కృష్ణా మిల్క్ యూనియన్ సూపర్వైజర్ కైలా రమేష్ నివాళులర్పించారు.

పంటపొలాల రహదారికి సహకరించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మూడు, 4వ నెంబర్ పంటకాలువల పక్కన ఉన్న మట్టి రోడ్డుల అభివృద్ధికి సహకరించాలని, వేకనూరు ఉపసర్పంచ్ తుంగల మురళి కృష్ణ శనివారం గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో గల మాగాని భూములకు వెళ్ళే రెండు మట్టి రహదారుల గురించి రైతులు పడుతున్న ఇబ్బందులను అర్జీ ద్వారా వివరించారు.

'స్పందన'కు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-గన్నవరం : దావాజీగూడెంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ కుమారుడు అమెరికా వాషింగ్టన్ చెందిన ప్రవాస భారతీయుడు కాజా విజయరానా ఆర్తీ పుణ్య దంపతులు వారి కుమారులు అనురాగ్, ప్రితీష్ శనివారం రూ.లక్ష చెక్‌ను ఇచ్చారు. విజయరానా మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గన్నవరం ప్రాంతంలో దివ్యాంగులకు,పేదలకు వృద్ధులకు అద్భుతమైన సేవలను అందిస్తున్నారని ఆయన అన్నారు. అనురాధకి కాజా విజయరానా ఆర్తీ దంపతులకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ తరుపున సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో పి.యమ్.జి కీర్తి స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న గోరుముద్ద'లో బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం బార్లపూడి లోని (ఏ.ఏ.) ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి నారేపాలెం శివశంకరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల హాజరు, విద్యార్థుల గైరు హాజరు లపై ఆరా తీశారు. గ్రామంలో బడి మానేసిన బడిఈడు పిల్లలుంటేదృష్టి పెట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముసిబోయిన శ్రీనివాసరావును ఆదేశించారు. ఈ సమయంలో 1నుంచి 5వ తరగతి వరకు గల పిల్లలను పరీక్షించి చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలలో గల 27 మంది పిల్లల్లో హిమగ్లోబిన్. తగ్గితే సచివాలయం ఆశా వర్కర్స్ సహకారంతో వారికి మందులు అందించాలని సూచించారు. ఇదే సమయంలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి సాంబార్లో క్యారెట్, బీట్రూట్ వంటి ప్రకృతి బలవర్ధకమైన కూరలను ముక్కలుగా వేసి పిల్లలకు పంపిణీ చేయాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సిఆర్పి తాతా సమర్పణరావు పాల్గొన్నారు.

డ్రోన్లతో పురుగు మందులు పిచికారి : శ్రీలత

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల నందు డ్రోన్ల ద్వారా పురుగు మందుల పిచికారి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీలత తెలిపారు డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, పంటలపై రసాయన మందులు పిచికారి చేయడానికి ఉపయోగపడుతుందని రైతులకు తెలియజేశారు. డ్రోన్ పనితీరు, వాడే విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కె వి కె ఫామ్ నందు సాగు చేస్తున్న మినుము పంటలో డ్రోన్ సాయంతో పురుగు మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు మంజువాణి,యశ్వంత్, రేవతి, వెంకటలక్ష్మి, నవీన్, ఇతర కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈ నెల 25వ తేదీన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని, ఓటు ప్రాముఖ్యతపై అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం తెలిపారు. జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘంను స్థాపించిన రోజును గుర్తుచేసు కుంటూ 2011లో తొలిసారిగా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకున్నామన్నారు. ఓటుకు మించింది లేదు, నేను కచ్చితంగా ఓటు వేస్తాను" థీమ్ తో ఈ సంవత్సరం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకొనేలా భారత ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొనేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజాస్వామ్యం, ఎన్నికలపై యువతీ యువకుల్లో బాధ్యతను గుర్తుచేయడం, 18 ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం అని పేర్కొన్నారు. ప్రజల్లో, విద్యార్థుల్లో ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయించ డంతో పాటు వారికి ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డులను అందజేయాలని ఎన్నికల నమోదు అధికారులకు సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ఓటు ప్రాముఖ్యతపై విద్యాసంస్థలు అవగాహన కల్పించాలన్నారు. వృద్ధ ఓటర్లను గుర్తించి సన్మానించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వారి పాత్రను యువతకు తెలియజేసేలా అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల దినోత్సవం రోజున ప్రతిజ్ఞ చేయడం, సాధార ప్రజలు, విద్యార్థులు ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ట్యాక్స్ తగ్గించకపోతే వేరే రాష్ట్రానికి వెళ్తాం

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం లారీ ఓనర్స్‌పై విపరతంగా ట్యాక్స్‌లు పెంచడం వల్ల లారీలను నడపలేని పరిస్థితిలో ఉన్నమాని వెంటనే పెంచిన ట్యాక్స్‌లను తగ్గిసారా లేక వేరే రాష్ట్రనికి తరలిపోమటారో తెలపాలని పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు గుత్తా శివరామకృష్ణ(చంటి), ఆర్.బి.ఆర్ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. శనివారం పెంచిన ట్యాక్స్‌లు, డిజీల్ ధరలను తగ్గించాలని కోరుతు పట్టణంలో ది లారీ ఓనర్స్ అసోసిచేషన్ అధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా లారీల పరిస్థితి పూర్తిగా దెబ్బతిందన్నారు. మన రాష్ట్రంలో రోడ్లు పూర్తిగా ద్వంసం అయిన పట్టించుకునే నాధుడే లేడన్నారు. ప్రభుత్వం గతంలో రూ.200 ఉండే గ్రీన్ ట్యాక్స్‌ను నేడు రూ.1350లు చేయలని చూడడం దారుణమన్నారు. ఇతర రాష్ట్రలో తక్కువ ధరకు వస్తున్న అయిలు రేట్లు మన రాష్ట్రంలో విఫరితంగా పెరిగిపోయన్నారు. క్వాటర్, 2క్వాటర్ ట్యాక్స్‌లను ఇష్టాను సారంగా పెంచడం వల్ల లారీలు నడపలేని పరిస్థితి వచ్చిందన్నారు. తోలుతలారీ ఓనర్లు, డ్రైవర్లు, సిబ్బంది లారీ స్టాండు నుండి నెహ్రూచౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రవాణశాఖ కార్యలయం వద్దకు నిరసనగా వెళ్ళి ఆర్‌టిఓకు విన్నత పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, గొళ్ళ శివా, మెరుగుమాల రామకృష్ణ, కాల్యాణ్, ఇరఫాన్, ఓనర్లు, డ్రైవర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కష్టానికి సజీవ సాక్ష్యం గృహం : మంత్రి జోగి రమేష్

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఇల్లు అంటే కేవలం ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించిన కట్టడం మాత్రమే కాదని.. గృహం అంటే ఒక మనిషి సుదీర్ఘకాలం పడిన కష్టానికి, సంతోషానికి సజీవ సాక్ష్యం వంటిదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శనివారం బంటుమిల్లి మండలం ఆముదాలపల్లి సచివాలయ పరిధిలోని రామవరపుమోడీ గ్రామంలో 553 గృహాలకు సంబంధించి గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా వాస్తవ లబ్ధిదారులకు అందుతున్నాయా తెలుసుకోవడం, అందకపోతే కారణాలు తెలుసుకొని అర్హులందరికీ అందించడమే ధ్యేయంగా ప్రతి గడపకు వెళుతున్నామన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పక నెరవేరుస్తున్నామని మంత్రి జోగి రమేష్ గ్రామస్తులకు తెలిపారు. గృహ నిర్మాణాలు పూర్తయ్యాక మౌలిక వసతులతో కలిపి ప్రతి అక్కచెల్లెమ్మ చేతిలో కనీసం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన ఆస్తిని పెట్టినట్లు అవుతుందని, ఇంత మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీరంతా హృదయపూర్వకంగా ఆశీర్వదించాలని మంత్రి జోగి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివసరావు, రామవరపుమోడీ గ్రామ సర్పంచ్ ఏకుల శివ, బంటుమిల్లి జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, ఎంపీపీ వెలివెల చినబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మలిశెట్టి రాజబాబు, ఎంపీడీవో జె. స్వర్ణ భారతి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మట్ట నాగబాబు ,జోగి వెంకటేశ్వరరావు, ఏఎంసి ఉపాధ్యక్షులు పాలడుగు బాబూరావు, యువజన నాయకుడు అబ్దుల్ మతిన్, వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో స్వచ్ఛ సుందర అశ్వరావుపాలెం

నూతన రహదారి, సుందరంగా అలంకరణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : దాతల సహకారంతో స్వచ్ఛ సుందర అశ్వరావుపాలెంకు స్వీకారం చుట్టామని సర్పంచ్ పి.ఎన్.వి లంకమ్మప్రసాద్ చెప్పారు. గ్రామానికి ప్రారంభంలో గల రహదారి 150 మీటర్ల పొడవు రోడ్డుకు రెండు వైపులా బుసక, రబ్బీసుతో అభివృద్ధి చేసి, సిమెంట్ పోల్ ఏర్పాటు చేసి మొక్కలు నాటామన్నారు. కొత్తపేట గ్రామానికి చెందిన దేవనబోయిన రేణుకయ్య జ్ఞాపకార్థం పంద్రాజు నాగ సాంబశివరావు ప్రోత్సాహంతో స్వచ్ఛ సుందర అశ్వరావుపాలెం కల సహకారం అయేందుకు మొట్టమొదటగా మంచి మనస్సుతో రేణుకయ్య కుమారుడు దేవనబోయిన వెంకట కృష్ణ కుమార్, నిశాంత్ కుమార్‌లు సహకారం అందించారన్నారు.

భోజనం ప్యాకెట్ల పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : షిరిడీ సాయి అన్న ప్రసాదంలో వృద్ధులు, వికలాంగులు, అనాధలకు శనివారం అవనిగడ్డ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీమణి సుజాత 80 మంది సాధువులకు, నిరుపేదలకు మధ్యాహ్నం, రాత్రి సమయంలో భోజనం ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తనకున్నంతలో సాటి వారికి సహాయపడాలని ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదనేది సాయి బాబా సూచించారని, ఆయన సూచనల మేరకే వృద్ధులకు, వికలాంగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

విలేజ్ లెవెల్ క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-ఉంగుటూరు : కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా, స్కైయూత్ ఆర్గ్ వారి ఆధ్వర్యంలో 20, 21 తేదీల్లో ఉంగుటూరు మండలం తేలప్రోలులోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో విలేజ్ లెవెల్ క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ క్రీడా పోటీలను కాలేజీ డిప్లొమా ప్రిన్సిపాల్ డి మురళి కృష్ణా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మండలంలోని క్రీడాకారులు నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటింగ్ అఫిలేటెడ్ మెంబర్ భీమాల వినోద్ కుమార్, కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ కొండవీటి సత్య నారాయణ యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

రేపు రిటర్డ్ ఉద్యోగులకు వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 23వ తేదీన రిటర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నామని గన్నవరం రిటర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఆవుటపల్లి మోహనరావు తెలిపారు. గన్నవరం సబ్ ట్రెజరీలోని రిటర్డ్ ఉద్యోగులు తమ ఐడి కార్డులు ఆధారకార్డు తీసుకురావాలని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చిన్న నాటి నుండే ఆర్యోగంపై శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-గుడివాడ : చిన్నతనం నుండే పిల్లల ఆర్యోగం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహిసే చిన్నారులు ఎంటు వంటి అనారోగ్యల బారిన పడరని పెలికాన్ అసుపత్రి వైద్యులు చిట్టూరి అఖిల్ అన్నారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని వండర్ కిడ్జ్ స్కూల్‌లోని 250 మంది విద్యార్థులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యులు అఖిల్ మాట్లాడుతూ చిన్న పిల్లల ఎదుగదలకు, దంతల పరీరక్షణకు, తల్లిదండ్రులు ప్రతేక శ్రద్ధ కనబరిస్తే పిల్లలు పూర్తిగా అరోగ్యం ఉంటరన్నారు. చైర్మన్ వై. శ్రీహర్షగౌతమ్, ప్రిన్సిపల్స్ వడ్డాది కృష్ణకుమారి, పులపా చంద్రశేఖర్, ఎం.డి విష్ణుచైతన్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్రంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నా కార్మిక రంగానికి చెందిన అనేక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈ నెల 23 వ తేది సోమవారం విజయవాడ దర్నా చౌక్ వద్ద ఉదయం 10 గంటల నుండి 12.30 నిమిషాల వరకు జరిగే దర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యదర్శి సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దర్నా సిభిరంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సాంబశివరావు అన్నారు.

ఎమ్మెస్పీతోనే బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం

విశాలాంధ్ర-గన్నవరం : బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలంటే మహాజన సోషలిస్టు పార్టీ అధికారం చేజిక్కించుకోవాలని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెస్పీ కన్వీనర్ మంద వేణుబాబు మాదిగ అన్నారు. తెలప్రోలులో శనివారం సాయంత్రం ఎమ్మెస్పీ కార్యకర్తల పాల్గొన్నారు. ఎమ్మెస్పి పార్టీ గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెస్పీ నాయకులు చౌటపల్లి జెమి మాదిగ, పలివేల పైడయ్యా మాదిగ,నాయకులు విశ్వనాదపల్లి వాసు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు కరువు : పోతుల నాగరాజు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు కరువయ్యాయని, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు వేతనాలు సక్రమంగా ఇవ్వలేకపోతున్నారని, శాంతి భద్రతల వైఫల్యం నానాటికి దిగజారుతుంది కళ్ళకు కట్టినట్లు కనపడుతుందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ అభ్యర్థిగా బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు. ఓ హోటల్లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దౌర్భాగ్య పరిస్థితుల్లోకి రాష్ట్రం నెట్టివేయబడిందని, యువత తమ బాధ్యతగా భావించి, ఇటువంటి పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేవారు కమ్యూనిస్టు భావాజాల కల పిడిఎఫ్ అభ్యర్థిగా పోతుల నాగరాజ్ అనే నన్ను బలపరచమని కోరారు.

మండల స్థాయి అధికారులతో సమావేశం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండల పరిషత్తు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. ఫణి ధూర్జటి డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామదర్శిని ప్రోగ్రాంలో ప్రజల నుంచి వచ్చిన స్వీకరించినవినతులను సంబంధిత అధికారులకు పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి ఎస్వీ శేషగిరిరావు పంచాయతీ అధికారి బాషా, తహసీల్దార్ వనజాక్షి, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

యాజమాన్య హక్కులను నిలబెట్టే పథకం 'స్వమిత్వా సర్వే'

విశాలాంధ్ర-ఉంగుటూరు : లంకపల్లిలోని ఓంద్రంపాడులో స్వమిత్వా సర్వే నిర్వహించారు. ఎం.పి.డి.ఓ జి.ఎస్ వి శేషగిరిరావు మాట్లాడుతూ ఆస్తిపై స్పష్టమైన యాజమాన్య హక్కులను నిలబెట్టే పథకం స్వమిత్వా సర్వే వలన కలుగుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలాన్ని పెంచిందనీ సర్వే పూర్తి చేయుటకు గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సిబ్బంది వారికి సహకరించాలి తెలిపారు.

సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఈ నెల 24,25 తేదిలలో మొదటి విడత మరియు ఫిబ్రవరి నెలలో 7వ తేది నుండి 10 తేది వరకు రెండవ విడత నిర్వహిస్తారని ప్రతి ఒక్కరు ఆధార్‌ను నవీకరించు(అప్‌డేట్) కోవాలని మండల ఇన్‌చార్జి ఎమ్.పి.డి.ఒ.నాగ రేవతి తెలిపారు.

పీటీఎంటీ ఫాసెట్‌లు, యాక్ససరీల విభాగంలో ట్రూఫ్లో బై హిండ్‌వేర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్లాస్టిక్ పైపులు, ఫిట్టింగ్స్ బ్రాండ్ ట్రూఫ్లో బై హిండ్‌వేర్ తమ విస్తరణ ప్రణాళికలను వెల్లడించింది. దీనిలో భాగంగా పీటీఎంటీ ఫాసెట్స్, ఫ్లష్ ట్యాంకులు, సీట్ కవరింగ్స్, ఇతర యాక్ససరీలతో కూడిన బాత్ ఫిట్టింగ్స్ విభాగంలో ప్రవేశిస్తున్నట్లు వెల్లడించింది. ట్రూఫ్లో ఇప్పుడు పీటీఎంటీ ఫాసెట్స్ కోసం 14 డిజైన్ వేరియంట్లను, ఆరు ఫ్లష్ ట్యాంక్ వేరియంట్లను విడుదల చేయడం ద్వారా విభిన్నమైన వినియోగదారుల అవసరాలను తీర్చనుంది.

లెనోవో 13వ జెన్ ఇంటెల్ కోర్ ప్రాసెసర్ శక్తితో కూడిన ల్యాప్‌టాప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంతర్జాతీయంగా సాంకేతిక అగ్రగామి సంస్థ లెనోవో, నేడు దేశంలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక 13వ తరపు ఇంటెల్ కోర్ ప్రాసెసర్స్‌తో తీర్చిదిద్దిన ల్యాప్‌టాప్‌ను విడుదల చేసింది. ఈ ప్రీమియం లెనోవో యోగా 9ఐను వైవిధ్యత కోసం తీర్చిదిద్దారు. దీనిలో ఇంటెల్ యొక్క అత్యాధునిక ప్రాసెసర్లు ఉన్నాయి. ఇది హైబ్రిడ్ ఆర్కిటెక్చర్ పనితీరుపై ఆధారపడి అత్యంత ఆకర్షణీయమైన పనితీరును అందిస్తుంది. ఇంటెల్ ఇవో ప్లాట్‌ఫామ్ తో కూడిన ఈ ల్యాప్‌టాప్, ప్రీమియం మొబైల్ అనుభవాలను సృజనాత్మకంగా అందించేలా తీర్చిదిద్దారు. అదే సమయంలో ఇది సిస్టమ్ బ్యాటరీ లైఫ్, స్పందన లేదా కనెక్టివిటీ పై ప్రభావాన్ని ఇది తగ్గిస్తుంది.

ట్రాఫిక్ రూల్స్ పాటించి, ప్రమాదాలను అరికట్టండి

విశాలాంధ్ర-పెదపారుపూడి : ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలను అరికట్టాలని స్థానిక స్టేషన్ ఎస్ఐ పి. నాగ కళ్యాణి అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి నాలుగు రోడ్ల కూడలిలో 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వాహనదారులకు తగు సూచనలు, సలహాలతో పాటు గులాబీ పుష్పం, చాక్లెట్లను అందించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శనివారం ఎస్సై మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వం "రహదారి భద్రత జీవితానికే రక్ష" అనే శ్లోకంతో రోడ్లపై నడుపుతున్న వాహనదారులకు ఎటువంటి అపాయాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమమును ప్రతి ఒక్కరూ పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ఏ స్టడీ ఎక్స్పోకు మంచి స్పందన

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారని, విదేశాలలో చక్కటి విద్యావకాశాలు ఉన్నాయని గ్లోబల్ ట్రీ బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ కపర్థి అన్నారు. గ్లోబల్ ట్రీ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హొటల్లో శనివారం 'యుఎస్ఎ స్టడీ ఎక్స్పో - 2023 జరిగింది. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గన్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులుస్వయంగా వచ్చి వారి విద్యా విధానం గురించి తెలియచేయడంతో విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకోవడం కనిపించింది. సుమారు 700 మంది విద్యార్థులు ఈస్టడీ ఎక్స్పోకు హాజరై ఉన్నత విద్యావకాశాల గురించి తెలుసుకున్నారు. తొలుత గ్లోబల్ ట్రీ బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ కపర్థి మాట్లాడుతూ అమెరికాలోని టాప్ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా కోర్సుల గురించి తెలియచేయడానికి తమ సంస్థ ప్రతి ఏటా స్టడీ ఎక్స్పో నిర్వహిస్తుందన్నారు. సుమారు 50 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గని కోర్సుల గురించి తెలిపారని, కొంత మంది స్పాట్ అడ్మిషన్లు కూడా తీసుకున్నారని తెలిపారు. హాజరుకాలేని వారు ఎం.జి.రోడ్డు ఎయిర్టెల్ ఆఫీస్‌ఎదురుగా ఉన్న తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

కథా గాన కళా ప్రపూర్ణుడు విశ్వనాథుడు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : హరికథా గాన కళాప్రపూర్ణుడు డాక్టర్ అమ్ముల విశ్వనాథుడని కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార స్వీకర్త,కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రం ప్రధానాచార్యులు వేదాంతం రామలింగశాస్త్రి అన్నారు. కళా ప్రపూర్ణ డాక్టర్ అమ్ముల విశ్వనాథ భాగవతార్ 107 వ జయంత్యుత్సవం శనివారం సాయంత్రం ఘంటసాల సంగీత నృత్య కళాశాలలోని కళావేదికపై ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల సౌజన్యంతో జరిగింది. సభా కార్యక్రమానికి ఆయన అధ్యక్షునిగా ప్రసంగిస్తూ హరికథా కథనం అమ్ముల వారి తపస్సుకు చిహ్నం అని అన్నారు. నవరస సంద్రం అమ్ముల వారి హరికథా గానమని అన్నారు. లయోలా కళాశాల విశ్రాంత ఉప ప్రధానాచార్యులు, సంస్కృతాంధ్ర పండితులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పవిత్రమైన హరికథా గాన కళా విలువల ఉద్దీపకుడు విశ్వనాథుడని అన్నారు. హరికథా గాన కళా చరిత్రలో ఆయనది ఒక అధ్యాయం అని అన్నారు. ఏ రంగంలోనైనప్పటికీ ఆరోగ్యకరమైన మార్పును అమ్ముల వారు ఆహ్వానించేవారని, సంప్రదాయ హరికథ ను శ్వాసగా జీవించారని అన్నారు. భక్తితో పాటు ధర్మ జాగృతిని కలిగిస్తూ పలు శాస్త్రాలకు సంబంధించిన ఎన్నో విషయాలను పండిత పామర జనరంజకంగా కథాగానం చేసేవారని అన్నారు. హరికథ కళకు గౌరవం తీసుకొచ్చిన వారిలో ముఖ్యులుగా చెప్పుకోవాలని అన్నారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం:30/2022, ఐ.పి.నెం: 6/2021
ఒ.ఎస్.నెం:101/2016

Between:-

1) కొండ్రెడ్డి. సుబ్బారెడ్డి (డైడ్), 2) కొండ్రెడ్డి లక్ష్మీకాంతమ్మ మరియు వగైరాలు ....పిటిషనర్స్/డిహెచ్‌ఆర్స్

Vs

1) నిమ్మగడ్డ నాగేశ్వరరావు (డైడ్), 2) నిమ్మగడ్డ లక్ష్మి మరియు వగైరాలు ....రెస్పాండెంట్స్/ ప్రపోస్ పార్టీస్

నోటీసు

టు,

(R2) నిమ్మగడ్డ లక్ష్మి, భర్త లేట్ నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 65 సం।।లు, రెసిడెంట్ ఆఫ్ తమిరిస గ్రామం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

(R3) నిమ్మగడ్డ బేబి, కుమార్తె లేట్ నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 42 సం।।లు, రెసిడెంట్ ఆఫ్ తమిరిస గ్రామం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

(R4)నిమ్మగడ్డ ప్రభు విజయ్‌కుమార్ కుమారుడు లేట్ నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 40 సం।।లు, రెసిడెంట్ ఆఫ్ తమిరిస గ్రామం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

అనువారికి ఈ నెంబరున పిటిషనర్స్ పై కోర్టులో ఐ.పి. దాఖలు చేయగా మీకు పై పిటీషన్‌లో నోటీసు నిమిత్తం తేది 14-2-2023 దినముకి వాయిదా వేయబడి వున్నది. కావున ఆ దినమున ఉదయం 10.30 గంటలకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమునందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

A. ప్రసాద్ రెడ్డి, I. సాయిప్రసాద్,
పిటిషనర్స్ తరపు న్యాయవాదులు, కావలి,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

దళితులు, ముస్లింలపై వివక్ష

రానున్న ఎన్నికల్లో రాజ్యాధికారం సాధించాలి : జడ శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలో, రాష్ట్రంలో దళితులు, ముస్లింలపై వివక్షత తో కూడిన ప్రభుత్వాలు ఉన్నాయని వాటిని సాగ నింపుకపోతే భవిష్యత్తులో మరింత దాడుల, దౌర్జన్యాలు, అత్యాచారాలు చూడాల్సి ఉంటుందని జై భీమ్ భారత్ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు. గాంధీనగర్‌లోని శ్రీరామ్‌పంక్షన్ హాల్‌లో శనివారం జై భీమ్ భాత్ పార్టీ- ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విస్తృత సదస్సు నిర్వహించారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో కనివినీ రీతిల దళితులు, ముస్లింలపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ముస్లింలు ప్రాణాలు త్యాగం చేశారన్నారు.దుర్మార్గమైన బిజెపి ప్రభుత్వానికి. వైసిపి ప్రభుత్వం అంట కాగుతుందన్నారు. బైబిల్ పట్టుకుని చర్చికి వెళ్లాలన్నా, టోపి పెట్టుకుని మసీదుకి వెళ్లాలన్నా భయపడే పరిస్థితి ప్రస్తుతం దేశంలో,రాష్ట్రంలో నెలకొందన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో సెక్యులర్ అనే పదానికి అర్థం లేకుండా చేశారని మండిపడ్డారు. అబ్దుల్ సలాం విషయంలో న్యాయం చేయలేని అసమర్థ ముస్లీం మంత్రి ఉన్నారన్నారు. ఈ సమావేశంలో రాజకీయ విశ్లేషకులు చెవుల కృష్ణంజనేయులు, వెంకటేశ్వరరావు, వై.కొండలరావు, పరసా సురేష్, ఖాజావలి, షేక్ రఫీఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు తొలగింపుతో ఉద్రిక్తత : సమావేశం ప్రాంగణంలో జై భీమ్ భారత్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మున్సిపల్ సిబ్బంది తొలగించటంతోపార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మున్సిపల్ సిబ్బందిని అడ్డుకొని ఎందుకు ఫ్లెక్సీలు తొలగించారో సమాధానం చెప్పాలని నిలదీశారు. మున్సిపల్ సిబ్బంది తీరుకు నిరసనగా రోడ్డుపై బైటాయించేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు జోక్యం చేసుకొని ఫ్లెక్సీలు ఎక్కడ తొలగించారో అక్కడ ఏర్పాటు చేయడంతో శాంతించారు.

మధ్యతరగతి ప్రజల కోసమే బెనిఫిట్ మెడికల్ బజార్

రేపు విద్యాధరపురం సితార సెంటర్‌లో ప్రారంభం.. కేవలం రూ.10కే వైద్య సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల కాలంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పడుతున్న వైద్య చికిత్స, ఔషధాల ఖర్చులను గణనీయంగా తగ్గించేందుకు, ఫార్మా రంగంలో తమకున్న 25 సంవత్సరాల అనుభవాన్ని మేళవించి 23న తాము నూతనంగా ప్రారంభిస్తున్న వ్యాపారాన్ని సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని బెనిఫిట్ మెడికల్ బజార్ అధినేత తాతా వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని టిక్కిల్ రోడ్డులో ఉన్న హొటల్ మనార్ ఫుడ్‌ప్లాజాలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాతా వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. లాభాపేక్ష రహితంగా ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు గట్టి సంకల్పంతో తాము ఈ వ్యాపారాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాధారణ మందుల దుకాణాల్లో లభించే ధరల కంటే అత్యంత చౌకయిన ధరలకే నాణ్యమైన మందులను విక్రయించనున్నట్లు చెప్పారు. మందులపై 80శాతం వరకు రాయితీ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 23న ఉదయం విద్యాధరపురంలోని సితార సెంటర్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో బెనిఫిట్ మెడికల్ బజార్ మందుల దుకాణాన్ని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రముఖ నటీమణి నవీనా జాక్సన్ బెనిఫిట్ మెడికల్ బజార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ముఠా కార్మిక మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : ముఠా హమాలి జట్టు లేబర్ మూడవ రాష్ట్ర మహాసభలు తిరుపతిలో ఈ నెల 29,, 30 31వ తేదీల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులు విరివిగా పాల్గొని 29వ తారీఖున జరిగే ప్రదర్శన జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ముఠామేస్త్రీలు సమావేశం వన్ టౌన్ లెనిన్ భవన్ నందు ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు సిహెచ్ శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ముఠా కార్మిక సంఘాల రాష్ట్ర మూడవ -మహాసభలను జయప్రదం చేయాలని 23వ తేదీన ఎం.బి భవన్లో చేగువేరా కుమార్తె, మనవరాలు పాల్గొనే సదస్సు జయప్రదం చేయాలని కోరారు. పార్టీ సభ్యత్వ రెన్యూవల్స్ పూర్తి చేయాలన్నారు. ముఠా కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనిచేసినప్పుడు ప్రమాదాలు జరిగితే కార్మికునికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషన్ ఇవ్వాలని 60 సంవత్సరములు నిండిన ప్రతి కార్మికునికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అనంతరం నగర ముఠా కార్మిక సంఘం కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు ఎజెండ్ అని ప్రవేశపెట్టి రాష్ట్ర కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బత్తుల తిరుపతయ్య, నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోరే కొండలరావు, బలగాని శీను, దబ్బు కొట్టు క్రీసు, సురసాని రామిరెడ్డి, నారాయణరెడ్డి, బుజ్జి, సన్యాసిరావు, బి.సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

తగిన నిధులు కేటాయించి
పేదల సొంతింటి కలను నెరవేర్చాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : కేవలం రూ. 1.80 లక్షలతో ఇల్ల నిర్మాణం అసాధ్యమని, కనీసం రూ.5లక్షలైనా నిధులు కేటాయిస్తే కుటుంబ సభ్యుల శ్రమదానంతో కొంత మేరకైనా పూర్తి చేసుకుని వారి సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటారని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగనన్న ఇళ్ల లబ్దిదారుల సర్వే, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 5వ రోజు శనివారం మైలవరం నియోజకవర్గం తాడిగూడెం, వెలగల గూడెం గ్రామాలలో సీహెచ్.కోటేశ్వరరావు, స్థానిక సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులతో మాట్లాడుతూ మీరెవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం గత కొన్ని దశాబ్దాలుగా పేదలకు కూడు, గూడు, నీడ కోసం వీరోచితమైన పోరాటాలు నిర్వహించదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాలు, మన జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలు, వేల మంది నిరుపేదలకు ప్రత్యక్ష భూ ఆక్రమణోద్యమాలతో సాధించి పెట్టి జీవనోపాధి కల్పించామని తెలిపారు. ఎట్టకేలకు జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో 3 లక్షలకుపైగా పంచారేగాని ఆ ఇంటి నిర్మాణానికి పునాదులకు కూడా చాలకుండా రూ.1.80 లక్షలు మాత్రమే ఇవ్వటం, తెనాలి రామలింగయ్య గుర్రానికి గడ్డిపెట్టిన చందంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో కనీసం రూ.5లక్షలు కేటాయించి పేదల సొంతింటి కలలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దిరిశనపు బుడ్డాయ్, సగుర్తి కోటేశ్వరరావు, సగుర్తి బాబు, జన్ని బాలయ్య, ఎస్.పుల్లారావు, బాబూరావు, జె.వెంకటేశ్వరరావు, డి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఇల్లు కేటాయించాలి

విశాలాంధ్ర-విజయవాడ : టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఇల్లు కేటాయించాలని జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.1.80 లక్షలు కాకుండా రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ 45వ డివిజన్, రోటరీనగర్లో లబ్దిదారులతో సంతకాలు సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివప్రసాదరాజు, సహాయకార్యదర్శి అంజురీ సూరిబాబు, స్థానిక నాయకులు పడాల తవుడమ్మ, ఎ.వి.రంగారావు, పి.విశాల్ అప్పికొండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

రావిపూడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ : భారత హేతువాద సంఘ ఛైర్మన్, "హేతువాది" మాస పత్రిక సంపాదకులు, బహుగ్రంథ రచయిత రావిపూడి వెంకటాద్రి మృతి పట్ల నాస్తికోద్యమ ప్రముఖులు మోతుకూరి అరుణకుమార్ శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన 101 సంవత్సరాల వయసు ఉన్న ఆయన వయోభార అనారోగ్యంతో గత 20 రోజులుగా అనారోగ్యంతో ఉన్నారని పేర్కొన్నారు. రావిపూడి వెంకటాద్రి వృద్ధాప్యంలో సైతం అలుపెరుగని సైనికుడు లాగా నాస్తిక హేతువాద ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళారని కొనియాడారు. ప్రకాశం జిల్లా ఇంకొల్లు కేంద్రంగా హేతువాద ఉద్యమాన్ని దేశ వ్యాపితంగా ప్రచారం చేశారని ,ప్రతిఏటా ఫిబ్రవరిలో ఇంకొల్లులో రెండు రోజుల పాటు సమావేశాలు పుస్తక ఆవిష్కరణలు జరిపే వారని పేర్కొన్నారు. నాస్తిక ఉద్యమానికి ఒక పెద్ద దిక్కుగా ఉన్న వెంకటాద్రి మరణం తీరని లోటని తెలిపారు.

నూరుశాతం పన్ను వసూళ్లే లక్ష్యం: డీఎల్పీఓ

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్) : ఎన్టీఆర్ జిల్లా నందిగామ, విజయవాడ, తిరువూరు డివిజన్ల పరిధిలోని వత్సవాయి, మైలవరం, కంచికచర్ల, వీరులపాడు, రెడ్డిగూడెం మండలాల పంచాయతీలలో పన్ను వసూళ్లు వేగవంతం చేసినట్టు డివిజనల్ పంచాయతీ అధికారి కళ్లేపల్లి పూర్ణచంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో డివిజన్ పరిధిలో పన్ను వసూళ్ల డిమాండ్ మొత్తం రూ.38 కోట్ల 14 లక్షల 78 వేలు కాగా, శుక్రవారం వరకు పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తం 15 కోట్ల, 70 లక్షల 86 వేలు అని చెప్పారు. కలెక్టర్ దిల్లీరావు, డీపీవో సునీత సూచనల మేరకు సిబ్బంది సహకారంతో గత నెలవరకు 20 శాతంగా ఉన్న వసూళ్లు నెల రోజుల వ్యవధిలోనే 42 శాతానికి పెంచినట్టు ఆయన వివరించారు. వత్సవాయి మండలం అల్లూరుపాడు పంచాయతీలో రూ.1,75,603 వసూలు చేయాల్సి ఉండగా రూ.1,38,077 వసూలైనట్టు చెప్పారు. రూ.37,526 వసూలు కావాల్సి ఉందన్నారు. చిన్నమోదుగుపల్లిలో డిమాండ్ రూ.43,400కు నూరుశాతం వసూలైనట్టు చెప్పారు. చిట్యాలలో రూ.2,08,308, దేచుపాలెం రూ.79,504, ఇందుగుపల్లి రూ.1,11,019, పెదమోదుగుపల్లి రూ.1,13,419, రామచంద్రాపురం రూ.55,713, సింగవరం రూ.1,32,031, మైలవరం మండలం సీతారాంపురం తండాలో రూ.28,558, కంచికచర్ల మండలం కునికిపాడులో రూ.97,621లతో నూరు శాతం వసూలు చేసినట్టు వివరించారు. పెరకలపూడులో రూ.2,21,545కు రూ.1,84,112 వసూలు కాగా రూ.37,433 వసూలు కావాల్సి ఉందన్నారు. మున్నలూరులో రూ.1,34,563, బత్తినపాడు రూ.59,045, సేరి అమరావరం రూ.70,688, వీరులపాడు మండలం చెట్టన్నవరంలో రూ.54,089, రెడ్డిగూడెం మండలం శ్రీరాపురంలో రూ.77,341 కు గాను రూ.7,321 అతి తక్కువ కాగా, రూ.70,020 వసూలు చేయాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ సిబ్బంది సహాయ సహకారాలతో మార్చినాటికి నూరు శాతం పన్ను వసూళ్లే లక్ష్యంగా పని చేస్తున్నామని డీఎల్పీవో పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ శాశ్వతంగా అమలు చేయాలి

డీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టి రాయప్ప

విశాలాంధ్ర-తిరువూరు: దళిత గిరిజనుల జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి, వారికే ఖర్చు చేసేలా పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేసేలా ఆర్డినెన్సు తేవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టి రాయప్ప డిమాండ్ చేశారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్ లో శనివారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయప్ప మాట్లాడుతూ తరతరాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న దళిత గిరిజనుల అభివృద్ధికి సంపూర్ణంగా ఉపయోగపడకుండానే ఈ నెల 23 నాటికి సబ్ ప్లాన్ కాలపరిమితి ముగిసిందని రద్దు చేయడం సరికాదన్నారు. పేరుకైతే చట్టం చేశారే గానీ, సబ్ ప్లాన్ నిధులు ఎప్పుడూ దళిత గిరిజనుల కోసం ఖర్చుచేసిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు. చట్టం గడువేగనుక ముగిసిందని రద్దుచేస్తే ఎస్సీ ఎస్టీ ల బతుకులు, ఆర్థిక హక్కులకు భంగం కలిగించే అవకాశం ఉందని రాయప్ప ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ ప్లాన్ చట్టం శాశ్వతంగా కొనసాగాలంటే అత్యవసరంగా శాసన సభను సమావేశపరిచి వెంటనే ఆర్డినెన్సు తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టం అమలుకు చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత గిరిజనులను సమీకరించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తిరువూరు నియోజవర్గ ప్రజా సంఘాల జేఏసీ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో లో రాష్ట్ర ప్రభుత్వం చట్టం కొనసాగించాలని తీర్మానించినారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల సీనియర్ ఎస్సీ నాయకులు సంబూరు శ్రీనివాసరావు, వివిధ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులుగా గద్దల ఆదాం, అధ్యక్షులు బొద్దుకోళ్ల ప్రేమరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమ్ము బాబురావు, ఉపాధ్యక్షులు కొత్తపల్లి సుందర్రావు, ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, మేరుగు రంజిత్ కుమార్, కోశాధికారి పెరుమాళ్ళ నిరంజన్, కార్యవర్గ సభ్యులు ప్రత్తిపాటి మల్లయ్య, మేకల జ్ఞాన రత్నం, వేల్పుల కృష్ణారావు, రాములు నాయక్, మారబత్తుల గోపాల్, గండి కృష్ణమోహన్, వేము రాజశేఖర్, మేకల కుమార్ లను ఎన్నుకున్నారు.

టిడ్కో ఇళ్లు కేటాయించకపోవడం దుర్మార్గం

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : సీపీఐ 50 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్దిదారులతో సంతకాలు సేకరణ, అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక గొల్లపాలెంగట్టు సాయిబాబా గుడి వద్ద సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజానికానికి ఇళ్లు ఇస్తామని, టిడ్కో ఇళ్ల నిర్మాణం పేరుతో మూడు సంవ్సరాల క్రితం లబ్దిదారుల ఒక్కొక్కరి నుండి పాతిక, యాభై వేలు, లక్ష రూపాయల చొప్పున కట్టించుకున్నారు. 90 శాతం వరకు గత ప్రభుత్వం పూర్తి చేసింది. తరువాత వైఎస్సార్ సిపి అధికారం లోకి వచ్చింది, పేద ప్రజలకు టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తే ఆ పేరు టీడీపి చంద్రబాబునాయుడు కి వస్తదన్న దుర్బుద్ధితో మన ముఖ్యమంత్రి తాత్సారం దుర్మార్గమని అన్నారు. పేద ప్రజలు టిడ్కోఇళ్ల కోసం అప్పులు తెచ్చి మూడు సంవత్సరాలుగా వడ్డీలు కట్టలేక, ఇళ్ల అద్దెలు కట్టలేక, నా నా అవస్తలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీగా టిడ్కో ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించి, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి లబ్ది దారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందని చెప్పారు. నగరంలో ఇళ్లు పూర్తి అయి మూడేళ్లు అయినా కూడా ఏ ఒక్కరికి కేటాయించలేదని, మన గడప గడపకు వచ్చిన వైసీపీ ఎమ్మెల్యేను అడిగి ఒత్తిడి తేవాలని 50 వ డివిజన్ ప్రజానికానికి పిలుపు నిచ్చారు. ఈ ప్రభుత్వ తీరుని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్దిదారులు అందరికి మేలు చేయాలని లక్ష్యంతో ఫిబ్రవరి 22 వ తేదీన మహాధర్నా కార్యక్రమం లో ప్రజలు భాగ స్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, నగర మహిళా సమాఖ్య కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, 54వ డివిజన్ కార్యదర్శి మురిగేషన్ రాము, 55వ డివిజన్ కార్యదర్శి పగడిపత్తుల రాము, 49వ డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, గాడి రాము, పిట్టా అప్పారావు, మోకా దుర్గారావు, జి. రామకృష్ణ, ఏ ఐ వై ఎఫ్ నగర్ ఉపాధ్యక్షుడు లంకే సాయి, సమిటి విష్ణు, సడికుడితి సూర్యనారాయణ, సయ్యద్ అకీమ్, కోకిల గడ్డ సత్యనారాయణ, ఇజ్జారి అప్పారావు, బి.వాసు, కర్రీ రాజేష్, తాటి వెంకట సాయి, తిరుమల శెట్టి త్రినాథ్, తుపాకుల నాగేశ్వరరావు, పెట్టేటి రాజేష్, ఇప్పిలి రంగారావు, జీర్రా లాజర్, కోరంకి చిన్నారావు, పోలాసు వెంకటేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసమే..

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా 37 రోజులుగా ప్రశాంత వాతావరణంలో మండల కార్యాలయాల ముందు మండల పోరాట కమిటీ నేతృత్వంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన వెలుబడలేదని, ఈ విధమైనటువంటి నిరంకుశత్వ ధోరణి ప్రజాస్వా మ్యానికి ప్రమాదకరమని వీరులపాడు మాజీ సర్పంచ్, సీపీఐ సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్ శనివారం దీక్ష శిబిరంలో విమర్శించారు. 37వ రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో వట్టికొండ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అన్యాయంగా మండల కేంద్రం మార్పుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే ఆయన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటన వచ్చేవరకు వివిధ రూపాల్లో ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. 37వ రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామానికి చెందిన పెరుమాలపల్లి మరియమ్మ, సుంకర స్వాతి, పిల్లి శోభారాణి, తంగిరాల మేరి,సుంకర జయమ్మ, ప్రతిపాటి మేరి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK SAYARA BIBI**, W/o. **SHAIK ASLAM**, resident of Door No.44-14/13-17, Tungam Ramulu Street, Near Pappulamillu centre, Madhura Nagar, Vijayawada-520011, NTR District, Andhra Pradesh. Have changed my name from **SHAIK SAYARA BIBI** (Old Name) to **SHAIK SAHERA BIBI** (New Name). Hereafter my name is known as **SHAIK SAHERA BIBI**

మహిళా శిశు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-ఎ కొండూరు : మహిళా అభివృద్ధిశిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎ సిరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎ. సిరి అన్నారు శనివారం మండలంలోని పెద్దతండ లో గల అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె గర్భిణీ స్త్రీలు బాలింతలతో మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని ప్రతిరోజు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకొచ్చి పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు అలానే అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ ప్రాథమిక విద్యా విధానాన్ని పరిశీలించారు ముఖ్యమంత్రి వైయస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఆమె పలువురు ఎనిమిక్ తల్లులను సందర్శించి శిశు పోషణ పై సూచనలు ఇచ్చారు అలానే బరువు తక్కువగా ఉన్న పిల్లల తల్లులతో మాట్లాడి క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు అంగన్వాడి కార్యకర్తలు కూడా గర్భిణీ స్త్రీలు బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారికి తగు సూచనలు ఇచ్చి క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రీస్కూల్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్వైజర్లకు సూచించారు ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసిన ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి ఉమాదేవి ఐసిడిఎస్ తిరువూరు సిడిపిఓ జి సత్యవతి సూపర్వైజర్లు టి.శివకుమారి జి ఝాన్సీ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గానాల రామమూర్తి 131వ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ : శ్రీని వాస నిలయం ఛారిటీస్ వారి ఆధ్వర్యం లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కట కం శ్రీనివాచారి నేతృత్వంలో రావుబహ దూర్ గానాల రామమూర్తి 131వ జయంతి కార్యక్రమం విజయవాడ యనమలకుదురులోని ఛారిటీస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ప్రముఖులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రముఖులను శ్రీనివాస నిలయం ఛారిటీస్ అధ్యక్షులు కటకం శ్రీనివాస చారి సన్మానించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భవరి శంకర్నాథ్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ భవరి రవి, ఎన్జేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కడియం సూరిబాబు, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ , జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చిప్పాడ చందు, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు చల్లపల్లి మోహనరావు, స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు కణితి వాసు, ఏపీ బీసీ ఫెడరేషన్ యువజన రాష్ట్ర ప్రధానకార్యదర్శి నెల్లిపూడి వెంకట్ విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు అందలూరి శ్రీధర్, ఏపీ పెయింటర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి దేవు రవి, జిల్లా యువజన నాయకులు వానపాముల నాగరాజు, వాడపల్లి శ్రీకాంత్ , ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శనగపాటి జయలక్ష్మి, శ్రీనివాస నిలయం ఛారిటీస్ సభ్యులు కటకం పద్మజ, వడ్లమూడి చిరంజీవి, పురోహితులు దీవి బాబూరావు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు ఏఐవైఎఫ్ కృషి

విశాలాంధ్ర-విజయవాడ : యువజన సమాఖ్య కార్యకలాపాలు దేశ సమైక్యతకు దోహదం చేశాయని చెప్పారు. ఇప్పటివరకు యువజన సమైక్య, కమ్యూనిస్టు పార్టీ ప్రజల్లో మమేకమై అనేక పోరాటాలు చేసిందని మాజీ కార్పోరేటర్ బుట్టి రాయప్ప అన్నారు. కేదరాశ్వరరావుపేట 34 డివిజన్లో శనివారం అఖిల భారత యువజన సమాఖ్య నిర్మాణ మహాసభ జరిగింది. కామ్రేడ్ కాళ్ల జోషఫ్ మర్రి జోషఫ్ రాయ్ ప్రాంగణంలో ఉమ్మడి నారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. డివిజన్ సీపీఐ కార్యదర్శి కాళ్ల చిన్నప్ప యువతను ఉద్దేశించి ప్రసంగించారు. విజయవాడ నగర యువజన సమైక్య కార్యదర్శి బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ 2014 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇస్తామని హామీ ఇచ్చి అమరావతి సాక్షిగా విదేశాల్లో ఉన్న నల్లధనం స్వదేశానికి తీసుకొచ్చి స్టేట్ బ్యాంక్ ద్వారా జీరో అకౌంట్ ఓపెన్ చేయించి ప్రతి పేద మధ్యతరగతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత నల్లధనం ఊసే లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో నవరత్నాలు అంటూ సామాన్యుల నవరంధ్రాలు మూసేశాడని దుయ్యబట్టారు. డిగ్రీ పూర్తయిన యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారని, విడతల వారిగా మద్యపాన నిషేధం అని చెప్పి నిషేధించకపోగా కొత్త కొత్త బ్రాండ్లు మార్కెట్లో తీసుకొచ్చి కూలి నాలి చేసుకునే అభాగ్యులకు తాగించి వాళ్ల ప్రాణాలు బలి తీసుకుంటున్నాడని విమర్శించారు. ఇంటి పన్ను కడతాం వాటర్ చార్జీలు కడుతున్నాం, చెత్త పన్ను మాత్రం కట్టమని చెప్పారు. చెత్త ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2024లో గెలిపిస్తే మన రాష్ట్రాన్నే అమ్మేస్తారని చెప్పారు. యువకులందరూ ఆలోచించాలి 34 డివిజన్ మహాసభకు నగర యువజన నాయకులు కాళ్ల విజయ్ ఎస్ కే అలీ లాల్ మోహన్ ఐ ఆంజనేయులు డివిజన్లో యువతీ యువకులు పాల్గొన్నారు. ముందుగా అమరజీవులకు నివాళులర్పిస్తూ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కె. నజీర్ విప్లవ గేయాలు ఆలపించారు.

టీడీపీలో ముదిరిన వర్గపోరు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట టీడీపీలో వర్గపోరు ముదిరి, ఒకరిపై ఒకరు అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకునేవరకు వెళ్లింది. విస్సన్నపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆకుల రాధాకృష్ణ విధానాలు తమకు నచ్చలేదంటూ పలువురు కార్యకర్తలు కొద్దిరోజుల క్రితం స్థానికంగా ఉన్న మండల, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. నాయకత్వం మార్పు చేయాలంటూ వారిపై ఒత్తిడి తేగా, సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో రెండురోజుల క్రితం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలంతా ఏకగ్రీవంగా పట్టణపార్టీ అధ్యక్షునిగా మర్రిబోయిన వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. తనను తొలగించి, తనస్థానంలో మరొకరిని ఎన్నుకున్న విషయమై ఆకుల రాధాకృష్ణ అనుకూల వర్గం ఒక్కసారిగా భగ్గుమంది. ఇది పార్టీ నియమావళికి వ్యతిరేకమని పేర్కొంటూ నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్, జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాంను కలసి ఎన్నికకు హాజరైన నాయకత్వంపై ఫిర్యాదులు చేశారు. పార్టీ నియమావళికి వ్యతిరేకంగా జరిగిన ఎన్నిక చెల్లదని అధిష్టానం తమకు తెలిపిందని రాధాకృష్ణ మద్దతుదారులు చెబుతుండగా, తాము ఎన్నుకున్న మర్రిబోయిన వెంకటేశ్వరరావే పట్టణశాఖ అధ్యక్షుడని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు. పట్టణపార్టీ అధ్యక్షుని హెూదాలో ఎవరు ఉన్నారన్న విషయమై నాయకత్వం మాత్రం ఎటువంటి ప్రకటన ఇంతవరకు విడుదల చేయలేదు.

కానిస్టేబుల్ పోస్టుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలో పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల వ్రాత పరీక్షకు నిర్వహణకు అధికారులు 5 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఆదివారం 4072 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష నిర్వహించే ఆయా కళాశాలల ప్రాంగణాలను శనివారమే పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. విజయవంతంగా పరీక్షలు పూర్తి చేయాలని డీసీపీ మేరీ ప్రశాంతి ఆదేశించారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 3వ ACMM న్యాయస్థానం విజయవాడ వారి **CCNo: 931/2016, CR.No: 270/2016, 279/2016, U/S 420 IPC** మరియు **CCNo: 5787/2018, CR.No: 182/2017 U/S 420 IPC** సూర్యారావుపేట పోలీస్స్టేషన్ కేసులలో ముద్దాయి అయిన తిక్కిశెట్టి, నాగేంద్రబాబు తండ్రి ఏకాంబరేశ్వరరావు 29సం॥లు, కాపు డోర్నెం : 41-1-113, మంటాడ వారి వీధి, కృష్ణలంక, విజయవాడ. అనువ్యక్తి గౌరవ న్యాయస్థానం నందు వాయిదాలకు హాజరు అగుటకు విఫలం అయినందున సదరు ముద్దాయిని గౌరవ కోర్టువారు ప్రకటించబడిన నేరస్తుడిగా పరిగణించారు. కావున సదరు ముద్దాయి నెలరోజులలోపు న్యాయస్థానంలో గాని, సూర్యారావుపేటP.S లోగాని లొంగిపోవలసి సదిగా తెలియపరచడం అయినది. సదరు ముద్దాయి ఆచూకీ తెలిసినవారు సూర్యరావు పేట **P.S S.H.O** గారికి **9490617681** లేదా **08662573092** నెంబర్లకు తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

INSPECTOR OF POLICE
SURYARAOPET, P.S
VIJAYAWADA CITY.

వెలదికొత్తపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయము
టెండర్ ప్రకటన

ఆర్.సి.నెం : 02/2023 | తేది : 21-01-2023

ఎన్.టీ.ఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, వెలదికొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో **2023-2024** సంవత్సరమునకు అనగా **ది.01-04-2023 నుండి ది.31.03.2024** వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **25.01.2023న 11:00 గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి **అదే రోజు మధ్యాహ్నం 2:00** గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళ్లలో తెలుసుకొనగలరు.

వ.నెం	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య స్వీపరు	01-04-2023 టు 31-03-2024	1000/-
2.	వీధి దీపాల రిపేర్ నిర్వహణ	01-04-2023 టు 31-03-2024	1000/-
3.	ట్యాంక్ వాచర్	01-04-2023 టు 31-03-2024	1000/-

శ్రీమతి చింతోటి శ్రీలత, సర్పంచ్, వెలదికొత్తపాలెం
ఎం.శివనాగేంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి, వెలదికొత్తపాలెం

CHANGE OF NAME

I, Gunaganti Srinivasa Rao S/o. Jamalaiah, R/o. D.No. 3-62, Ganapavaram Village, Mylavaram Mandal, Krishna District-521230, Andhra Pradesh, India. My name was mentioned in my education records as **Gunaganti Sreenivasa Rao** (Old Name). Whereas our name was mentioned in Aadhaar Card & Pan card as **Gunaganti Srinivasa Rao** (New Name). Hereafter my name is known as **Gunaganti Srinivasa Rao.**

IN THE COURT OF THE HON'BLE DISTRICT CONSUMER FORUM - II AT VIJAYAWADA

P.P.No : 19/2017 IN C.C.No: 134/2016

Between :
PALLAPOTHU UMA MAHESWARA RAO - D.H.R/Complainant
And
1. SRI SATYASAI VASUNDHARA HOUSING PVT.LTD Rep.by its Managing Director **Ch. Kanaka Durga 2. CH. KANAKA DURGA** - J.D.R's/Opposite parties

To,
J.D.R/Opposite Party No:1 : Sri Satyasai Vasundhara Housing Pvt.Ltd Rep.by its Managing Director Ch. Kanaka Durga Hindu, Aged abourt 60 years, Business and Proparties, R/o. D.No: 3-14, Jaya mitra Towers, Kotte vari Street, Ramavarappadu, Vijayawada Rural.
J.D.R/Opposite Party No:2 : Ch. Kanaka Durga Managing Director **Sri Satyasai Vasundhara Housing Pvt.Ltd** Hindu, Aged abourt 60 years, Business and Proparties, R/o. D.No: 3-14, Jaya mitra Towers, Kotte vari Street, Ramavarappadu, Vijayawada Rural.

పై నెంబరు దావాలోని 1వ మరియు 2వ J.D.R's/ Opposite parties ప్రతివాదులైన వారు పై కోర్టు వారి ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తము **ది.20-02-2023వ తేదీన ఉదయం 10.30ని॥లకు** మీరు స్వయంగా కానీ, మీ తరపు న్యాయవాది ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షము నందు పై నెంబరు గల దావాను తీర్మానించబడును.

వాయిదా తేదీ : **20-02-2023**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మల్లంపల్లి భవానీశంకర్, న్యాయవాది
డోర్ నెం : 21-11/15-4, మధురానగర్, విజయవాడ,
సెల్ : 9652206666, 8886336666

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, గుణదల, ఏస్.ఎల్.వి అమరావతి గ్రాండ్ , డోర్ నెం:బ్లాక్-ఎ ప్లాట్ నెం:జి1రు. వాస్తవ్యులు బండి మాధవరావు గారి కుమారుడు బండి రవిచంద్ర శేఖర్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా,ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కార్పోరేషన్, పెద్దబావి సెంటర్, ఆర్.సి.యమ్ చర్చి దగ్గర, క్రీస్తురాజపురం, డోర్ నెం:53-1-301/0, వాస్తవ్యులును, మరియు ప్రస్తుతం కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బండారుగూడెం గ్రామ డోరు నెం:6-1/2-10రు గల కాపురస్తులు కొక్కిలగడ్డ పురుషోత్తం గారి కుమారుడు కిక్కిలగడ్డ కన్నయ్య గారి వద్ద నుండి అయిన ఈ దిగువ షెడ్యులు ఆస్తిని కృష్ణా జిల్లా ప్రస్తుతం ఏలూరు జిల్లా, విసన్నపేట సబ్ రిజిష్టారు వారి యిలాకా దస్తావేజు నెం: 6755/2021 ద్వారా కొనుగోలు చేసి నా క్లయింటు వారి వద్ద నుండి సేల్ డిడ్ చేసుకొని యున్నారు. కావున సదరు సేల్ డిడ్ ద్వారా సదరు ఆస్తిని స్వాధీనం చేసికొనుటకు నాక్లయింటు సిద్ధపడినారు. కావున సదరు ఆస్తి స్వాధీనం పై ఎవరికైన ఏ విధమైన అభ్యంతరము లున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు ఈ క్రింది అడ్రసుకు లిఖిత పూర్వకంగా తెలియ చేయగలరు. ఏ విధమైన అభ్యంతరాలు రానిచో నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లయింటు స్వాధీనం చేసికొందురు. గడువు తదుపరి వచ్చు ఏలాంటి క్లెయిములు నా క్లయింట్ ను బైండు చేయజాలవని తెలియజేయడమైనది

షెడ్యూలు:- కృష్ణాజిల్లా, విసన్నపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలకా కొర్లమండ గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, కొర్లమండ గ్రామ సర్వే నెం: 625/11రు, దాఖలా య 0.49 1/2 సెంట్లు లేక 0.200 హెక్టార్లుగల మెరక భూమికి హద్దులు:-

తూర్పు: పోలిమేర దారి, దక్షిణం: కొక్కిలగడ్డ సురేష్గారి భూమి, పడమర:కొకొక్కిలగడ్డ సామేల్ గారి భూమి, ఉత్తరం: కొక్కిలగడ్డ రమేష్ గారి భూమి, యీ హద్దుల మధ్య య.0.49 1/2 లేక 0.200హెక్టార్లు మెరక భూమి కి యావత్ యాజమెంట్ హక్కులతో

ఇట్లు:-
తలారి గురు వర ప్రసాద్
న్యాయవాది
డోర్ నెం:52-4-81,
విజయనగర్కాలనీ విజయవాడ-8
ఫోన్: 9963674239
Dt.22-01-2023,
Vijayawada.

ప్రకటన

నా క్లయింటు ICICI Home Finance Company Limited, Vijayawada వారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునదిఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని **కొన్నే పరుశురామయ్య** గారి కుమారుడు **కొన్నేనాగరాజు** గారు **ది.22.09.2014వ** శ్రీ గుణదల సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. **7828/2014**రుగా రిజిష్టర్డ్ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా నూతక్కి శారదాంబ గారి వద్దనుండి క్రయము పొంది తదాది షెడ్యూలు ఆస్తిని సర్వ, సంపూర్ణ, స్వాధీన, హక్కు భుక్తములతో అనుభవించుచున్నారనియూ మరియు సదరాస్తి **నూతక్కి శారదాంబ** గారికి **ది.30.03.1986**వ వ్రాసు కొన్న అన్-రిజిస్టర్డు వాటాల జాబితా రీత్యా సంక్రమించబడినది అని తెలుపుచున్నారు.

కాగా కొన్నే నాగరాజు గారి వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయము పొందుటకు **కంది రామస్వామి** గారి కుమారుడు **కంది సోమునాయుడు** గారు **ది.19.12.2022**వ క్రయము ఖరారు చేసుకొనియున్నారు. సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు ఋణసదుపాయము పొందుటకు, సదరాస్తిని కొనుగోలు చేసిన దరిమిలా సదరాస్తిని బ్యాంక్ వారికి తనఖా చేయుటకు ICICI Home Finance Company Limited, Vijayawada వారికి అభ్యర్ధన చేసియున్నారు.

కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తి పై ఎవరికైననూ ఏవిధమైన హక్కులుగాని, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరి ఏ విధమైన అభ్యంతరములు గాని, ఉన్న యెడల, వారు ఈ ప్రకటన తేది నుండి **7రోజుల** లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములుగాని రాని యెడల, మా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి ఋణసదుపాయము కలుగజేయుదురు. ఆ దర్మిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు గానీ, క్లయములుగానీ, నా క్లయింట్లును గాని, షెడ్యూలు ఆస్తిని గాని బైండు చేయజాలవని, మా క్లయింటు షెడ్యూలు ఆస్తి పై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ, ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

షెడ్యూలు : 1వ అయిటం: యన్.టి.ఆర్.జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలోని చేరిన, జాగీరు మాచవరం ఆస్తికి పాత సర్వే నెం.6, యన్.టి.యస్. నెం.11 దాఖలా చ.గ.65. 25లు స్థిరాస్తికి హద్దులు. **తూర్పు :** ప్లాటు నెం.23, **దక్షిణం :** యితరుల ఆస్తి **పడమర :** ప్లాటు నెం.22 పార్టు కొంత, 2వ అయిటం దారి స్థలం కొంత **ఉత్తరం :** ప్లాటు నెం.21

2వ అయిటం: పై 1వ అయిటం దాఖలా చ.గ.19.11లు దారి స్థలం హద్దులు. **తూర్పు :** పై 1వ అయి టం దాఖలా ఆస్తి **దక్షిణం:**ప్లాటు నెం.22పార్టు **పడ మర :** అ.30లు వెడల్పు గల రోడ్డు **ఉత్తరం :** ప్లాటు నెం.21

ఆర్.కృష్ణ, అడ్వకేట్
డోర్ నెం.30-22-69, ఏలూరు రోడ్డు,
విజయవాడ-520002. ఫోన్ నెం: 9885942416.